వరంగల్ పశ్చిమ

ఆంధ్రజ్యోతి 19

వరంగల్ అర్బన్ • శనివారం 23 జూన్ 2018

www.andhrajyothy.com

# 'కిట్స్'లో యోగా దినోత్సవం

హసన్‌పర్తి, జూన్ 22: ఎర్రగట్టు గుట్ట వద్ద గల కిట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో ప్రపంచ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం యోగా కార్యక్రమాలు నిర్వహించారు.

ఈ సందర్భంగా కళాశాల డైరెక్టర్ వై.మనోహర్ మాట్లాడుతూ యోగాతో సంపూర్ణ ఆరోగ్యం సిద్దిస్తుందన్నారు. యోగా మనిషిలో అంతర్లీణంగా దాగి ఉన్న శక్తిని వెలికి తీస్తుందన్నారు. అనంతరం కళాశాల క్రీడా విభాగాధిపతి పింగిళి రమేశ్‌రెడ్డి మాట్లాడుతూ మానవ జీవన ప్రయాణంలో రోజు రోజుకు పెరుగుతున్న ఒత్తిడిని జయించడానికి యోగా ఎంతగానో తోడ్పడుతుందన్నారు.

అనంతరం రెసిడెన్షియల్ స్కూల్ విద్యార్థులు యోగా ప్రదర్శనలు చేశారు. అనంతరం వారి కి బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో పీడీ శ్రీనివాస్‌రెడ్డి, సుధీర్‌రెడ్డి, ఇంద్రసేనారెడ్డి, సతీష్, రాఘవేంద్రభట్, వేణుగోపాల్‌రావు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.



గురుకుల విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న కళాశాల డైరెక్టర్ మనోహర్